PRESS RELEASE

# జన్మభూమి పూర్తి కాగానే అర్హులందరికీ ఇళ్లు

## జన్మభూమి లోగానే అర్హులకు పెన్షన్లు

## కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, డిసెంబర్ 29: గత మూడేళ్లలో ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణం కింద మంజూరైన 6 లక్షల ఇళ్లలో ఇంకా రూ. 60వేల ఇళ్ల పనులు ప్రారంభం కాలేదని, వాటిని వెనువెంటనే వెంటనే ప్రారంభించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. శనివారం ఉండవల్లి ప్రజావేదికలో నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇళ్లులేని పేదలు 10 లక్షల మందికి పైగా ఉన్నట్లుగా ఆధార్ లింకేజిని అనుసరించి తెలుస్తోందని, పేదలందరికీ ఇళ్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, జన్మభూమి లోపల ఎంతమందికి ఇళ్లు లేవో అంచనా వేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వారందరికీ జన్మభూమి–మా ఊరు పూర్తికాగానే ఇళ్ల మంజూరు పత్రాలు ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించారు. జనవరిలో మరో 4లక్షల ఇళ్ల నిర్మాణ పనులకు పునాదులు వేసేలా చూడాలి.మంచిరోజు చూసి భారీఎత్తున మళ్లీ సామూహిక గృహ ప్రవేశాలను పండుగలా నిర్వహించాలని సీఎం ఆదేశించారు.

### గృహమిత్రల సేవలు

గ్రామాల్లో,పట్టణాల్లో ఇళ్ల నిర్మాణ పర్యవేక్షణకు 'గృహమిత్ర'లను నియమించుకోవాలని, మెప్మా,డ్వాక్రా మహిళలను గృహమిత్రలుగా ఎంపిక చేయాలని, ఇంటికి కొంత చొప్పున వారికి గౌరవ పారితోషికం ఇచ్చేలా వీలు కల్పించవచ్చని సీఎం అన్నారు. ఇళ్ల నిర్మాణంలో గ్రామీణ,పట్టణ శాఖల మధ్య సమన్వయం అవశ్యమని స్పష్టం చేశారు. అవసరాన్ని బట్టి హౌసింగ్ కార్పోరేషన్ ద్వారా రుణాలకు వెళ్లాలని, ప్రభుత్వం తరపున గ్యారంటీ ఇస్తామని, ఇళ్ల నిర్మాణంలో లబ్దిదారులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ జన్మభూమిలో పరిష్కరించాలని సీఎం ఆదేశించారు.

ఒంగోలు, ఏలూరు, కడప అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీలు అయ్యాయని, యూడిఏ కిందకు వచ్చిన ఈ 3పట్టణాలలో ఇళ్ల నిర్మాణ పనులు మరింత వేగవంతం కావాలని ముఖ్యమంత్రి కలెక్టర్ల సమావేశంలో

కోరారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలో మొత్తం ఇప్పటి వరకు 19,57,429 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో నిర్మాణం పూర్తయిన ఇళ్లు 7,45,339. నిర్మాణ దశలో మరో 11,61,812 ఇళ్లు. ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణం కింద 10,00,086 ఇళ్లు మంజూరు కాగా 4,06,142 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. పీఎంఏవై-ఎన్టీఆర్(గ్రామీణ్) పథకం కింద 1,20,943 ఇళ్లు మంజూరు కాగా 43,071 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యిం. పీఎంఏవై-ఎన్టీఆర్(అర్బన్) పథకం కింద 3,86,804 ఇళ్లు మంజూరు కాగా 69,963 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఎన్టీఆర్ స్పెషల్ హౌసింగ్ కింద హుద్‌హుద్ బాధితులకు 9,170 ఇళ్లు మంజూరు చేయగా, 8,788 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది.

**పెన్షన్లకు కొత్తగా 2.65 లక్షలు: జన్మభూమిలోగా అర్హులను గుర్తించాలని సీఎం ఆదేశం**

కొత్తగా పెన్షన్లకు 2.65 లక్షల దరఖాస్తులు వచ్చాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శనివారం కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి సామాజిక భద్రతా పెన్షన్లపై మాట్లాడుతూ అర్హులందరికీ పెన్షన్లివ్వాలని, జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలోగా పరిశీలించి వెంటనే మంజూరు చేయాలని కోరారు. గిరిజనుల పెన్షన్ల వయోపరిమితిని 50 ఏళ్లకు తగ్గించామని, ఇందుకు సంబంధించి వచ్చిన 60 వేల దరఖాస్తులను పరిశీలించాలని ఆదేశించారు. పరిశీలించి మంజూరు చేసిన లబ్దిదార్లకు ఫిబ్రవరి నుంచి పెన్షన్లు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ పథకాల లబ్ది అర్హులకు అందాలని, అత్యధిక కుటుంబాలకు సంక్షేమం చేరువ కావాలని అన్నారు. ఒకే కుటుంబంలో రెండు పెన్షన్లు ఇవ్వాల్సి వచ్చినప్పుడు పేదరికం, మానసిక వైకల్యం, శారీరక వైకల్యం ప్రాతిపదికన అర్హతలను నిర్ణయించాలని చంద్రబాబు సూచించారు.

**శానిటేషన్‌కు ఇవ్వాల్సిన రూ.100 కోట్లు వెంటనే విడుదల**

పాఠశాలల్లో నిర్మించిన మరుగుదొడ్ల నిర్మాణాలకు ఇవ్వాల్సిన రూ.100 కోట్లను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. మధ్యాహ్న భోజనం, డ్వాక్రా మహిళా సంఘాలకు చెల్లించాల్సిన సొమ్ము వెంటనే ఇవ్వాలన్నారు.

బిల్లుల చెల్లింపుల్లో నెలల తరబడి జాప్యం సరికాదని, ఆయా శాఖలు సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రాభివృద్ధికి ఎంతో కష్టపడుతున్నామని, మనం చేస్తున్న కష్టం కూడా ప్రజలకు కనపడాలని, చేసినవన్నీ జన్మభూమి సందర్భంగా గ్రామసభల్లో వివరించాలని ముఖ్యమంత్రి కోరారు.

కుటుంబ స్థాయిలో ఏం చేశాం? గ్రామ, వార్డు స్థాయులలో ఏం చేశామో అనే అంశాలను ప్రతి గ్రామంలో స్టిక్కర్లు, వాల్ పోస్టర్లు, గోడ రాతల ద్వారా ప్రచారం చేయాలని చంద్రబాబు కోరారు.

## నాలుగేళ్లలో రూ.2,409 కోట్లు, అందజేసి చంద్రన్న బీమా పరిహారం

### కొత్తగా 56,783 దరఖాస్తులు

2018–19లో 'చంద్రన్న బీమా' కు 56,783 దరఖాస్తులు వచ్చాయని వచ్చాయని, 49,596 దరఖాస్తులను పరిష్కరించామని, రూ.750 కోట్లు మేరకు ప్రయోజనం కలిగించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఈ ఏడాది 3,640 కుటుంబాలకు ప్రమాద బీమా పరిహారం అందజేశామని వివరించారు. ఈ నాలుగేళ్లలో రూ.2,409 కోట్లతో 1.98 లక్షల దరఖాస్తుదారులకు సాధారణ బీమా పరిహారం అందజేశామని తెలిపారు. మనం ఇంత స్థాయిలో ప్రజలకు లబ్ధి చేస్తున్నప్పుడు, మనం చేసిన సహాయాన్ని, విలువను ప్రజలే మనకి వారి సంతోషాన్ని, సంతృప్తిని వివరించేలా ఉండాలని చంద్రబాబు చెప్పారు. బీమా క్లెయిమ్స్ పరిష్కారంలో కేంద్రం నుంచి నిధులు పెండింగ్ లేకుండా చూడాలని సీఎం కోరారు. కేంద్రం కొర్రీలు పెట్టడం, కోతలు విధించడం మామూలైందని, రాష్ట్రం నుంచి ఇవ్వాల్సింది ఇచ్చేయండి, కేంద్రం నుంచి రావాల్సిన వాటికోసం పోరాడదామని ముఖ్యమంత్రి అన్నారు.

## చంద్రన్న పెళ్లి కానుక

రాష్ట్రంలో 2019–19 ఆర్థిక సంవత్సరంలో 39,602 పెళ్లిళ్లు జరిగాయని, , 2,31 5మందికి 20% చెల్లింపులు చేశామని, 33,528 మందికి 100% చెల్లింపులు చసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. చంద్రన్న పెళ్లి కానుక, గిరిపుత్రికా కళ్యాణ పథకం,బిసి,ఎస్సీ దరఖాస్తులు అన్నింటినీ పరిష్కరించాలని, పెళ్లికానుకల పంపిణీ సక్రమంగా చేయాలని చంద్రబాబు ఆదేశించారు. సొమ్ము చెల్లింపులో జాప్యం ఉండకూడదని, లోపాలు, అవకతవకలు లాంటి ఆరోపణలు రాకూడదని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి యువనేస్తం: రూ.80.77 కోట్లు చెల్లింపు

డిసెంబర్ నెలలో 'ముఖ్యమంత్రి యువనేస్తం' కింద – 3,31,723 మంది లబ్దిదారులకు రూ. 80.77తో యువనేస్తం భృతి అందించామని చంద్రబాబు చెప్పారు.

ఈనెలాఖరుకు ముఖ్యమంత్రి యువనేస్తం అర్హుల సంఖ్య 4 లక్షలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. పెన్షన్లు తీసుకుంటున్న కళాకారులకు ప్రత్యేక శిక్షణనివ్వాలని, వారి సేవలను సద్వినియోగపర్చుకోవాలని సీఎం చంద్రబాబు కోరారు. పెన్షన్లు తీసుకుంటున్న కళాకారులు అందరికీ ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని, కళాకారుల సేవలు సద్వినియోగం చేసుకోవాలని సీఎం ఆదేశించారు.

**యువత నైపుణ్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత**

యువత నైపుణ్యాలను పెంచడానికి ప్రభుత్వం తరపున అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, .ఇంజనీరింగ్ పట్టభద్రులలో మన రాష్ట్రమే ముందుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఉన్నత విద్యాశాఖ,నైపుణ్యాభివృద్ధి సంస్థ దీనిపై మరింత దృష్టిపెట్టి దేశంలో మన రాష్ట్రమే ముందుండేలా శ్రద్ధపెట్టాలని సీఎం కోరారు. యువత ఆలోచనలన్నీ వినూత్న ఆవిష్కరణలపైన, నైపుణ్యాభివృద్ధిపైన ఉండేలా మనవంతు కర్తవ్యం నెరవేర్చాలన్నారు.

నైపుణ్య శిక్షణకు సంబంధించి 400 శిక్షణా కేంద్రాలకు తొలిబ్యాచ్ లో 11వేల మంది, రెండవ బ్యాచ్ లో 23 వేల మందికి 2 వారాలపాటు శిక్షణ ఇచ్చామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. శిక్షణకు హాజరైన వారిలో 40% మంది అదనపు నైపుణ్యం పెంచుకున్నారని అధికారులు వివరించగా, సీఎం స్పందిస్తూ ఎంతమంది ఎంపికయ్యారన్న అంశమే నైపుణ్యాభివృద్ధికి గీటురాయి అని చంద్రబాబు అన్నారు. అవసరాన్ని బట్టి అనుసరించి హౌసింగ్ కార్పోరేషన్ ద్వారా రుణాలకు వెళ్లాలని, ప్రభుత్వం తరపున గ్యారంటీ ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. ఇళ్ల నిర్మాణంలో లబ్దిదారులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ జన్మభూమిలో పరిష్కరించాలని సీఎం ఆదేశించారు.

**ఫిబ్రవరి నాటికి 352 అన్న క్యాంటీన్లు**

ఫిబ్రవరి నాటికి 352 అన్నక్యాంటీన్లు ప్రారంభమవుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. 175 నియోజకవర్గాలలో ఒక్కొక్క నియోజకవర్గంలో కనీసం ఒక్క అన్నక్యాంటీన్ ప్రారంభించే విధంగా చూడాలని సీఎం సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో కలిపి 368 అన్న క్యాంటీన్ల ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటికి 165 పూర్తయ్యాయని సీఎం చెప్పారు. మరో 45 అన్నక్యాంటీన్ల నిర్మాణం పురోగతిలో ఉందని చెప్పారు. ఇదిలా ఉంటే అన్నక్యాంటీన్లలో పేదలకు రెండు పూటలా ఐదు రూపాయిలకే కడుపు నిండా భోజనం, అల్పాహారం లభిస్తున్నాయి.

ఒక్కో క్యాంటీన్‌లో ఉదయం 350 మందికి అల్పాహారం, 450 మందికి మధ్యాహ్న భోజనం, మరో 300 మందికి రాత్రి భోజనం అందిస్తున్నారు. ఇప్పటివరకు అన్నక్యాంటీన్ పథకానికి ప్రభుత్వం రూ.31 కోట్లు సబ్సిడీ కింద ఇచ్చింది. గుంటూరు జిల్లాలో అత్యధికంగా 44 అన్నక్యాంటీన్లు, కృష్ణాజిల్లాలో 38, తూర్పుగోదావరిలో 39, విశాఖలో 36 అన్నక్యాంటీన్లు ఉన్నాయి.

### వైద్యంపై తగ్గిన తలసరి ఖర్చు

వైద్యంపై తలసరి ఖర్చు రూ.5770 నుంచి రూ.587కు తగ్గించామని, జేబు నుంచి వైద్యానికి పెట్టే తలసరి వ్యయాన్ని 50% పైగా తగ్గించిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గత ఏడాదికన్నా స్వైన్ ఫ్లూ 18% తగ్గిందని, అంటువ్యాధుల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సీఎం కోరారు. ఎన్టీఆర్ సుజల పథకం, ఆర్వో ప్లాంట్లు వచ్చాక ఉద్దానం ప్రాంతంలో కూడా కిడ్నీ వ్యాధులు నియంత్రణలోకి వచ్చాయని సీఎం తెలిపారు. మిగిలిన ప్రాంతాలలో కూడా రక్షిత తాగునీటిని అందరికీ అందుబాటులోకి తెస్తే చాలా వరకు అంటువ్యాధుల బెడద తగ్గించవచ్చన్నారు. 108 సేవలు అందించడంలో అంతర్జాతీయంగా మెరుగైన సేవలను అధ్యయనం చేసి ఇక్కడ మన రాష్ట్రానికి అన్వయించి అమలు చేయాలని కోరారు.

### ఎన్టీఆర్ వైద్యసేవ కింద ప్రసూతి సేవలు, అంగన్ వాడీ భవనాలకు అన్ని హంగులు

ఎన్టీఆర్ వైద్యసేవలో తొలిసారి కాన్పులను చేర్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులలో కాన్పులకు కూడా ఎన్టీఆర్ వైద్య సేవను వర్తింపజేస్తున్నామన్నారు. ఇందువల్ల ఐఎంఆర్, ఎంఎంఆర్ ఇంకా గణనీయంగా తగ్గించగలమన్నారు. మహిళలలో రక్తహీనతను గణనీయంగా తగ్గించామని, ఇంకా పట్టణాలలో అక్కడక్కడా ఉందని చెప్పారు. బాలసంజీవని మరింతగా అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి కోరారు. అంగన్ వాడి భవనాలన్నింటిలో మరుగుదొడ్లు, విద్యుత్,తాగునీటి వసతి ఉన్న రాష్ట్రం ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని సీఎం స్పష్టం చేశారు. ఈ ఏడాది 1456అంగన్ వాడి భవనాల నిర్మాణం పూర్తిచేశాంమని, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు వివరించారు. ఎన్టీఆర్ వైద్యసేవ,చంద్రన్న సంచార చికిత్స,ఎన్టీఆర్ బేబికిట్స్, ఉచిత వైద్యపరీక్షలు అన్నింటిలో 80%పైగా సంతృప్తి ప్రజల్లో రావాలి కోరారు. బాలామృతం,అన్న అమృతహస్తం,మధ్యా హ్నభోజనం అన్నింటిలో 90%పైగా సంతృప్తి ప్రజల్లో ఉందని, అదే విధమైన సంతృప్తి వైద్యఆరోగ్యంలో కూడా రావాలని ముఖ్యమంత్రి సూచించారు.

సంక్రాంతికల్లా అన్ని అంగన్ వాడి భవనాల్లో తాగునీరు,విద్యుత్,మరుగుదొడ్ల వసతులు కల్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఎక్కడా పోషకాహార లోపం అనేదే ఉండకూడదని, మహిళలు,శిశువులు పూర్తి ఆరోగ్యంతో ఆనందంగా ఉండాలని, కడప,అనంతపురం,చిత్తూరు జిల్లాలలో పారిశుద్యం మెరుగుపడాలని సీఎం ఆదేశించారు. అలాగే ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించే పద్ధతి మరింత మెరుగుపడాలని సీఎం అన్నారు.

**పరిశుభ్రమైన మంచినీరు ఇద్దాం**

గుంటూరు,గోదావరి జిల్లాలలో మంచినీరు పరిశుభ్రంగా లేదన్న అభిప్రాయం వస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ‘ప్రజలనుంచి ఇలాంటి ఫిర్యాదులు రాకుండా పనిచేయాలి. వాటర్ ట్యాంకర్లు రావడం లేదనే మాట ఎవరూ అనకూడదు. రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ఇప్పటినుంచే తగిన చర్యలు తీసుకోవాలి., మన తొలి ప్రాధాన్యత తాగునీటి సరఫరా. ఎక్కడా తాగునీటికి ఇబ్బందులు ఉండకూడదు. జలవనరులు,గ్రామీణ,పట్టణాభివృద్ధి శాఖలు సమన్వయం చేసుకోవాలి’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పాఠశాలల ప్రహరీగోడల నిర్మాణం పూర్తిచేయాలని, డిజిటల్ తరగతి గదులు వెంటనే పూర్తిచేయాలని చంద్రబాబు కోరారు. గతంలో అంగన్ వాడీ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, అలాంటిది ఇప్పుడు అంగన్ వాడిపైనే పూర్తి శ్రద్ధపెట్టామని చంద్రబాబు అన్నారు.

మౌలిక సదుపాయాలతో పాటు అంగన్ వాడి సేవల్లో మంచి పురోగతి ఉందని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. పాఠశాల విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ కూడా ఆదే స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఘన వ్యర్ధాల నిర్వహణలో 8,397 షెడ్ల నిర్మాణం పూర్తిచేశామని, మిగిలినవి కూడా సంక్రాంతికల్లా పూర్తిచేయాలని ఆదేశించారు. 12,626 ట్రైసైకిళ్లు అందజేశామని, ఎల్ ఈడి బల్బుల ఏర్పాటును జనవరి 31 కల్లా పూర్తిచేస్తామని అన్నారు. ఇంకుడు గుంతల తవ్వకం చాలా మందకొడిగా జరుగుతోందని, వెంటనే పూర్తిచేయాలని, సవివర నివేదికలు అందజేసిన అన్నిప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ పై కలెక్టర్లు దృష్టి పెట్టాలని, గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి పనులు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.